సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 10, అక్టోబర్ 2024 పేజీలు - 8

# భారత ఆహార సంస్థలో బతుకమ్మ సంబరాలు



*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

భారత ఆహార సంస్థ, నల్గొండ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలు ఈరోజు ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై, ఆటపాటలతో తెలంగాణ పూల పండుగ నిర్వహించారు. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపేలా రంగురంగుల ముగ్గులతో సంస్థ ప్రాంగణాన్ని అలంకరించి, సంప్రదాయ బద్ధంగా వేడుకను నిర్వహించారు. మినీ ఇండియాను ప్రతిబింబించేలా భారతీయ సంస్కృతిలోని వైవిధ్యాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ నల్గొండ ఇన్చార్జి డివిజనల్ మేనేజర్ హీరా సింగ్ రావత్, ఏజిఎం డా.రాఘవేంద్ర సింగ్, మహిళా ఉద్యోగినుల ప్రతినిధి కృష్ణవేణి, సీనియర్ అధికారులు కెఎన్‌కె ప్రసాద్, రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, కెకె షా, రవి కుమార్, బి.రాము తదితరులు పాల్గొన్నారు.





### క్రీడా రంగంలో తెలంగాణను

# దేశంలోనే ముందుంచేందుకు ప్రభుత్వం కృషి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

క్రీడా రంగంలో తెలంగాణను దేశంలోనే ముందుంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో ఇండియా వుమెన్ ఖో ఖో తెలంగాణ రాష్ట్ర సెలక్షన్ ట్రయల్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయస్థాయి సెలక్షన్స్ కు నిర్వహిస్తున్న ట్రయల్స్‌లో క్రీడాకారులందరూ రాణించాలని కోరారు. గతంలో తెలంగాణకు ఈ క్రీడలలో సిల్వర్ మెడల్ వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడా రంగంలో ముందుంచేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా గచ్చిబౌలిలో స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి భవిష్యత్ ఒలంపిక్స్‌లో రాష్ట్రం ముందుండే విధంగా చూస్తున్నదని చెప్పారు.ఆటో డ్రైవర్ కుమారుడైన టాప్ బౌలర్ సిరాజ్‌కు ప్రభుత్వం తరఫున గ్రూప్ వన్ ఉద్యోగంతో పాటు, 500 గజాల స్థలాన్ని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించిందని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో పాల్గొనాలని మంత్రి కోరారు. జనాభాలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ ఒలంపిక్స్ పథకాల్లో చివరి నుండి రెండో స్థానంలో ఉందని,సౌత్ కొరియా లాంటి చిన్న దేశం రెండు వందల మెడల్స్ సాధిస్తే మన దేశం రెండు మెడల్స్ సాధించడం బాధాకరమైన విషయం అని అన్నారు .ప్రతి ఒక్కరికి చదువు ఎంత ముఖ్యమో, ఆటలు కూడా అంతే ముఖ్యమని, చదువుతోపాటు ఆటలపై శ్రద్ధ చూపిస్తే శారీరకంగా, మానసికంగా సామర్థ్యాలను కలిగి ఉంటారని అన్నారు. ఉమెన్ ఖోఖో క్రీడాకారులకు ప్రతీక్ ఫౌండేషన్ తరఫున ట్రాక్ సూట్ కొనుగోలుకై రెండు లక్షల రూపాయల ఇస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక టోర్నమెంట్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఖేలో ఇండియా ఉమెన్ ఖో ఖో జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడారు. ఇన్చార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, డిఎస్పి శివరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య తదితరులు హాజరయ్యారు.

# రైతుల అకౌంట్‌లో 3 రోజుల్లో డబ్బులు

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

రైతులకు ఇబ్బందులు కలగకుండా 3 రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లో దాన్యం అమ్మిన డబ్బులు జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్రంలోనే మొదటి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గత సీజన్లో సైతం దాన్యం కొన్న 3 రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేయడం జరిగిందని గుర్తు చేశారు. వానకాలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడిన లేదా చెల్లింపులు ఆలస్యమైన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రత్యేకించి సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని, గ్రేడ్ -ఏ దాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయల మద్దతు ధర, సాధారణ రకానికి 2320 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించిందని, రాష్ట్రంలో 53% సన్నాలు పండుతున్నాయని, ధనవంతులతో పాటు, పేదలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున సన్నాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మిల్లర్లు సన్న బియ్యంతో పాటు, దొడ్డు రకానికి సైతం ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దొడ్డు ధాన్యాన్ని తీసుకోవాలని అన్నారు. తెలంగాణలో సన్నధాన్యానికి 500 /-రూపాయల బోనస్ ప్రకటించినందున పక్క రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అధికారులు ముందు జాగ్రత్త తీసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, ఒకేసారి రాష్ట్రంలోని 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణాలు రుణమాఫీ చేయడం జరిగిందని రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న వారి రుణాలను వారం పది రోజుల్లో రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతోపాటు పేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నామని, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్ ఇస్తున్నామని తెలిపారు. ఎస్ ఎల్ బి సి ఇంజన్ పాడైతే అమెరికా నుండి దానికి సంబంధించిన విడిభాగాన్ని తెప్పించడం జరిగిందని, డిసెంబర్లో పనులు మొదలుపెట్టి రెండేళ్లలో సొరంగం పనులు పూర్తి చేస్తామన్నారు. అన్ని కులాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 200 కోట్లు రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లను కట్టిస్తున్నామని, మొదటి విడతన 20 నియోజకవర్గాలలో ఈనెల 11న పనులు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా జిల్లాలోని అన్ని చెరువులకు సాగు నీటి అందించడంలో భాగంగా 12 మిషన్లను మిగతా 2లో

# అనుముల తహసిల్దార్ 14 రోజుల రిమాండ్

### ధరణి కుంభకోణంలో తహసిల్దార్‌తో పాటు, ధరణి ఆపరేటర్ జగదీష్ అరెస్ట్

*నల్గొండ జిల్లా బ్యూరో*





సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ గతంలో తహసీల్దారుగా పనిచేసిరైతు బంధు కుంభకోణం ప్రస్తుత అనుముల హనుమల తాసిల్దార్‌గా పనిచేస్తున్న జయశ్రీని 14 రోజులపాటు రిమాండ్ చేశారు. రైతుబంధు కుంభకోణంలో 14 లక్షల 63 వేల రూపాయల ఈ విషయంలో సహా చేశారు. ఈ విషయం పై అధికారులు విచారణ నిర్వహించి తహసిల్దార్‌తో పాటు, జగదీశ్‌లను బుధవారం 14 రోజులపాటు రిమాండ్ చేశారు. ధరణి ఆపరేటర్ జగదీష్ బంధువుల పేరిట 2019లో పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేసిన తహసిల్దార్ జయశ్రీ అవినీతికి పాల్పడినట్లు తేలింది. హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ రెవెన్యూ పరిధిలో 36.23ఎకరాలకు ధరణి ద్వారా పాసుపుస్తకాలు పొంది రైతుబంధు నిధులు స్వాహా చేశారు. తహసిల్దార్, పట్టాదారులు 50-50 నిష్పత్తిలో రైతుబంధు నగదును పంచుకున్నారు. అవినీతికి పాల్పడిన తహసీల్దారుపై 420, 406, 409,120 (బి), 468,467 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# రాష్ట్రంలో 12వ బెటాలియన్‌కు మంచి పేరు

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వివరాలు 8లో

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ దక్షిణ తెలంగాణ

## కో -ఆర్డినేటర్‌గా అనంతుల మధు



చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ దక్షిణ తెలంగాణ కో - ఆర్డినేటర్‌గా మండలం లోని బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన అనంతుల మధు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యాలకు గురవుతున్న ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 250 గజాల ఇంటి స్థలం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యాని ఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అంశం ప్రకటించి అమలు చేయడం లేదని విమర్శించారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆత్మకూరు ఎం, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో పల్లెపహాడ్ గ్రామంలో కోల ఉప్పలయ్య అనారోగ్యం కారణంగా మంగళవారం మరణించడం జరిగినది. వారికి రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కెహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలను గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సుంకరి పరశురాములు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపల్లి పెంటయ్య, కుసుమని సత్యనారాయణ, మొగలాగని ఆంజయ్య, ఆలంశెట్టి సురేష్, కొమిరిశెట్టి ఐలయ్య, మాజీ వార్డ్ మెంబర్ గజ్జెల్లి పరశురాములు, మచ్చ నగేష్, లక్కర్స్ రమేష్, అల్లం చెట్టి రామచంద్రు, గజ్జెల్లి జానీ, కాల మల్లేష్, సుంకరి రాములు, అల్లం చెట్టి సందీప్, పంజాల రవి, జట్ట నరసయ్య, కొత్తపెల్లి మల్లయ్య, బోడపాట్ల మోహన్ రెడ్డి, రాజయ్య, గజ్జెల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టీయు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడిగా సామినేని శ్రీనివాస్



కోదాడ, మేజర్‌న్యూస్ : పిఆర్‌టియు 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నడిగూడెం మండలంలోని తెల్లబల్లి హైస్కూల్లో పని చేయుచున్న సామినేని శ్రీనివాస రావును ఎంపిక చేసి, నిన్న హైదరాబాదులో పిఆర్‌టియు రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం పట్ల కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, ఉపాధ్యక్షులు, ఎర్రవరం ప్రాథమిక సహ కార పరపతి సంఘం అధ్యక్షులు నలజాల శ్రీనివాస రావు, కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండపు సతీష్, ముత్తవరపు సైదేశ్వర రావు, కోదాడ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మందలపు శేషు, కోదాడ పట్టణ మాజీ కౌన్సిలర్ దండా వీరభద్రం, సాధినేని అప్పారావు, నల్లపునేని కృష్ణారావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, తుమ్మలపల్లి భాస్కర రావు, ముత్తవరపు కోటేశ్వరావు, వేమూరి గోవిందరావు, సాతులూరి హనుమంతరావు, మల్లెల పుల్లయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.

## కోదాడ సబ్ కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సిలివేరు వెంకటేశ్వర్లు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది శిలివేరు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కోదాడ బార్ అసోసియేషన్‌లో గత మూడు దశాబ్దాలుగా సిలివేరు వెంకటేశ్వర్లు న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. ఆయన గతంలో కోదాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా, ఎస్బిఐ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. వెంకటేశ్వర్లు విద్యాభ్యాసం 10వ తరగతి వరకు చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ రామన్నపేట ప్రభుత్వ కళాశాలలో, డిగ్రీ హైదారాబాద్‌లోని అంబేద్కర్ కళాశాలలో, లా డిగ్రీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఎపీపీగా ఎంపికైన సందర్భంగా సిలివేరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. కాగా కోర్టులో ఎపీపీగా విధుల్లో చేరుతున్న వెంకటేశ్వర్లును స్నేహితులు, పలువురు న్యాయవాదులు, పురప్రముఖులు అభినందించారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నియోజకవర్గ కేంద్రంలో నిర్మించాలని

## కళ్లకు గంతలు కట్టుకొని నిరసన



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 19 నియోజకవర్గ కేంద్రాలలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ సిడెన్షియల్ స్కూల్ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ పై కండ్ల గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తుంగతుర్తికి మంజూరైన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను తిరుమలగిరి తగిలించారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అదే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తిరుమలగిరి మండలం తొండ గ్రామం తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామ్యూల్ స్పందించి ఈనెల 11న తొండ తిరుమలగిరిలో జరగనున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రోకోలతో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ళ రవికుమార్, గోపగాని శ్రీను, బొంకూరి మధు, బొంకూరి మల్లేష్ , బొజ్జ సాయి కిరణ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు, తడకమళ్ళ మల్లికార్జున్, చింతకుంట్ల సురేష్, పోతరాజు భాను ప్రకాష్, మధు, బొంకురి సాయికుమార్, బొంకూరి శ్రీకాంత్, బత్తుల సతీష్, తడకమళ్ళ ప్రవీణ్, కొండగడుపుల శ్రీను, కడియం గోపి, బొంకూరి ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతుల అకౌంట్‌లో 3 రోజుల్లో డబ్బులు

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసి తన సొంత నిధులు 80 లక్షల ఖర్చుతో డిస్ట్రిబ్యూటరీలలో పూడిక తీత, చెట్ల తొలగింపును చేపట్టడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో 70000 ఉద్యోగాలు ఇచ్చామని, బుధవారం 11,000 మంది డిఎస్సి ద్వారా ఎంపికైన టీచర్లకు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు. చెప్పారు. బ్రాహ్మణ వెల్లేముల ద్వారా డిసెంబర్లో చెరువులు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు 25 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని యంత్రాంగం 15 రోజులు కష్టపడి పనిచేసి దాన్యాన్ని కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. అధనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వాన కాలంలో జిల్లాలో 7 లక్షల 50000 మెట్రిక్ టన్నుల ధాన్యం రానుందని అంచన వేసినట్టు తెలిపారు. ఇందుకు గాను 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రైతులు నాణ్యత ప్రమాణాలకు తగ్గకుండా ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ 17% మించకుండా చూడాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా నియంత్రించడంలో భాగంగా వాడపల్లి, నాగార్జునసాగర్‌లో చెక్ పోస్టు ఏర్పాటు చేశామని, సన్నధాన్యం, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వెంటనే పొందేందుకు కొనుగోలు కేంద్రం వద్దనే పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో అధ్యక్షులు నాగరత్నం రాజు అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి, నల్గొండ మాజీ జెడ్పిటిసిలు రామిరెడ్డి, లక్ష్మయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరయ్యారు.

## పేదలను హక్కున చేర్చుకుంటున్న ప్రజా నాయకుడు

### - పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ అర్బన్ కాలనీలో 1వ వార్డ్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు రెండు కాళ్ళు లేవు తల్లితో కలిసి గుడి వద్ద బిక్షటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కీ"శే"భరిగాలా శంకర్ చనిపోవడం జరిగింది. పోలిశెట్టి అనిల్ కుమార్ మాజీ కౌన్సిలర్ జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వెళ్లి వారి మృతదేహానికి పూలమాల వేసుకొని నివాళులర్పించినారు. చనిపోయిన శంకర్ దహన కార్యక్రమాలకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.5000 వారి తల్లికి భారీగాల జయమ్మకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. భవిష్యత్‌లో వారి కుటుంబం సభ్యులకు అని విధాలు అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం వస్తుపుల అభినేయ, కిట్టు, పత్తి రమేష్, శ్రీను, రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశించినా పట్టించుకోని అధికారులు

### సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలి



వలిగొండ, మేజర్‌న్యూస్ : వలిగొండ పట్టణ ఆవాస గ్రామమైన మల్లేపల్లి గ్రామానికి చెందిన స్థానిక రైతులు సుధాకర్ బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు సరిగా లేక ఇండ్లలోని నుండి వచ్చే మురికి నీరు రోడ్డుపైకి రావడంతో రోడ్డు గుంతల మయమై వచ్చిపోయే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మురికి నీరు నిల్వ ఉండడంతో పెద్ద ఎత్తున దోమలు చేరి రాత్రి వేళలో ఇండ్లలోకి ప్రవేశించి దోమలు కుట్టడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని వాపోయారు. అంతేకాకుండా పక్కనే ఉన్న పంట పొలాలకు మురికి నీరు ప్రవహించడంతో చేతికి వచ్చిన పంట బురదలో కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామంలో పర్యటించినప్పుడు గ్రామ ప్రజలు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అయినా అధికారులు మాత్రం సమస్యను పరిష్కరించలేదని ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించి రైతులను, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు.

# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన డీఎస్సీ 2024కు ఎంపికైన అభ్యర్థులు



కోదాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ 2024 సెలెక్టెడ్ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కోదాడ నుండి అధికారులు అభ్యర్థులను బుధవారం బస్సుల్లో హైదరాబాద్ కు తరలించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు వెళుతున్న బస్సులను జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి కోదాడ తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంఇఓ సలీం షరీఫ్‌లు జండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అభ్యర్థులను సమీకరించి అన్ని సౌకర్యాలను కల్పించి హైదరాబాదుకు తరలించినట్లు పేర్కొన్నారు. కోదాడ డివిజన్ నుండి మొత్తం 95 మంది అభ్యర్థులు రెండు బస్సుల్లో పోలీసు ఎస్కార్ట్‌తో తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు తల్లాడ శ్రీనివాసరావు, మాగి గురవయ్య, ఉపేందర్ రావ్, పిడతల వెంకటేశ్వర్లు, కోదాడ పట్టణ ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

# అమృత రెడ్డి దిన కర్మలో పాల్గొని ఆర్థిక సహాయం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రమాదంలో గాయపడి మరణించిన నల్గొండ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేప అమృతా రెడ్డి దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మరో 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, కార్యదర్శి బడుపుల శంకర్, మాజీ సర్పంచులు, పందిరి జాన్ రెడ్డి, ఎల్కా శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన సంగిశెట్టి క్రిస్టఫర్‌కు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రిష్టఫర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. నిజమైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేంతవరకు తాను పనిచేస్తానని అన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షిరాం వర్ధంతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్సిరాం గారి 18వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణ గడ్డ పైన డాక్టర్ : విశారదన్ మహారాజ్ నాయకత్వంలోనే బహుజన రాజ్యం సాధ్యమని జిల్లా కన్వీనర్ శ్రీను మహారాజ్ మాట్లాడారు. జిల్లా నాయకులు శంకర్, వెంకన్న, జగన్, ఎల్లయ్య, గిరి, వినోద్, మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

# కోలాట బృందంనకు చీరెలు పంపిణీ చేసిన కంచర్ల రమాదేవి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి నల్లగొండ 42 వార్డు గొల్లగూడకు చెందిన 27 మంది మహిళలు కోలాటం నేర్చుకొని కోలాటం ముగింపు సందర్భంగా 27 మంది మహిళలకు చీరలు, గజ్జెలు అందజేశారు. ఈ సందర్భంగామహిళలు, తమకు ఉచితంగా గజ్జెలు చీరలు అందజేసిన నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డికి వారి సతీమణి కంచర్ల రమాదేవికి, ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్న టీఆర్ఎస్ మండల నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కొడంగల్ నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రజలకు హాని తలపెట్టే ఫార్మాసిటీని విరమించుకోవాలని, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటానికి మద్దతుగా బుధవారం మండలం నుండి బయలుదేరుతున్న మాజీ ప్రజా ప్రతినిధులను మండల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచ్చారు. అరెస్టు అయిన వారిలో బద్దుల రమేష్, దోమల సతీష్, ఎండి అమీర్, బత్తుల వెంకటేశం, ఆవుల శ్రీధర్, బొడ్డుపల్లి రాజు, గర్దాస్ విక్రమ్, బుర్ర శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ

# ప్రమాద బీమా చెక్కు అందజేసిన చిరుమర్తి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి మల్లయ్య ప్రమాదవశాత్తు కొన్ని నెలల క్రితం మరణించగా అతడు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వలన అతనికి పార్టీ 2 లక్షల ప్రమాద బీమా చెక్కును, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మల్లయ్య అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఆకుటుంబానికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎల్లవేళలా ఆదుకుంటానని కుటుంబ సభ్యుల కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు బాలగోని నరసింహ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం, కార్యదర్శి మోటార్ నరేష్, నాయకులు ఆవుల శ్రీధర్, గుజ్జల సంజీవరెడ్డి, వీరమళ్ళ వెంకటేశం, కొండగడప చింటూ, బోయపల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు బుధవారం తుర్కపల్లి మండలం మల్కాపల్లి గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బాంక్ పక్కన వెంకటాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి కుమారుడు, కల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఏర్పటు చేసిన శ్రీ లక్ష్మీ దుర్గ వే బ్రిడ్జి, వాషింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు కానుకగా చీరలను అందించేదని అట్టి సాంప్రదాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసిందని అన్నారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ శాగార్ల పరమేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీందర్ గౌడ్, మాజీ సర్పంచులు, నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మలప్ప, బిచ్చు నాయక్,సురేష్, భూక్యా రాంజీ నాయక్, అనుముల వెంకట్ రెడ్డి,సింగం వెంకటేశ్, గోవిందా చారి,అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు లు గిద్దె కరుణాకర్, గుగులోత్ బద్దు నాయక్, భాస్కర్ నాయక్, టిఆర్ఎస్వి ఆలేరు నియోజకవర్గ సెక్రటరీ జనరల్ రాసాల ఐలేష్ యాదవ్, నాయకులు తుపాకీ బాలరాజు, కానుక రాజు, యాదగిరి, మధుసూదన్ రెడ్డి, రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



# స్వర్ణ గిరిలో సహస్ర నామార్చన



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైనటువంటి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు ప్రాతకాలంలో సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన పురస్కరించుకొని ఆర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్థమును బంగారపుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేయి నామాలను స్తుతిస్తూ సహస్ర నామార్చన ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆలయంలోని లక్ష్మీ మంటపంలో కొలువు తీర్చి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించారు. బుధవారం అష్టదళ పాదపద్మార్చన సేవ ఘనంగా చేయడం జరిగింది. తద్విష్ణోహెూ పరమం పదం, సదాపశ్యంతి సూరయః అని వేదం చెప్పినట్లుగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు పద్మ పుష్పాలతో అష్టదళ పాద పద్మారాధన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నయన మనోహరముగా తిలకించితన్మయులైనారు. స్వర్ణగిరి క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఈ ఉత్సవాలలో ఏడవ రోజున శ్రీమాత శ్రీ విద్యాలక్ష్మి స్వరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు జ్ఞానప్రదాయని అయిన శ్రీ విద్యాలక్ష్మి అమ్మవారి శ్రీ సూక్త సహిత శ్రీ మహాలక్ష్మి హవనం విశేషంగా నిర్వహించారు. విద్యాలక్ష్మి స్వరూపంలో దర్శనమిచ్చిన అమ్మవారి ముందు పుస్తకాలను పలకలను పెట్టి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు మానేపల్లి రామారావు మురళి కృష్ణ గోపి కృష్ణ సూచనల మేరకు పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించి పుస్తకాలను ఉచితంగా పంపిణి చేసారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వర్ణగిరి శ్రీ పద్మా వతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మణి మయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరితపు ష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభోత్సవ మండపం నందు కొలువు తీర్చి శ్రీ స్వామివారి నిత్య కళ్యానమహెూ త్సవాన్ని అర్చకస్వాములు అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణమ హెూత్సవాన్ని తిలకించిమంత్ర ముగ్ధులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3400 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఏడవ రోజున శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలలో శ్రీ పద్మావతి అమ్మవారు శ్రీ విద్యాలక్ష్మి అమ్మవారి స్వరూపంలో తిరువీధి ఉత్సవంలో మేళతాళ మృదంగమంగళ ద్వనుల మధ్య భక్తుల గోవింద నామ స్మరణలతో మాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. అనంతరం సహస్ర దీపాలంకార మండపంలో శ్రీ విద్యాలక్ష్మి అమ్మవారి అవతారంలో సహస్ర దీపాల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు శ్రీ విద్యాలక్ష్మి అమ్మవారిని నయనమనోహరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య సన్నిధిలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో అమ్మ వారిని స్వర్ణాభరణాలతో, పట్టు పీతాంబరాలతో, పూలమాలలతో అలంకరించి శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళిని పఠనం చేస్తూ అమ్మవారికి కుంకుమార్చన. సేవను ఘనంగానిర్వహించారు. అర్చకస్వాములు మహా మంగళహారతులు సమర్పించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు.

## గ్రామానికి బెంచీలను బహుకరించిన సంతోష్ యాదవ్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ నాయకులు వల్లంల సంతోష్ యాదవ్ ఆ గ్రామానికి 50 బెంచీలు బహుకరించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. బస్టాండ్ నుంచి గ్రామంలో ఉన్న ప్రతి దేవాలయం వద్ద ప్రజలకు ఇబ్బంది కలగకుండా విశ్రాంతి కోసం బెంచీలను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఏదోరకంగా సేవ చేయాలనే దృక్పథంతో తాను ముందుకు వెళుతున్నానన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించి ఏ సహాయమైనా తాను ముందు ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టియస్‌యుటియఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గానికి 2025 మార్చిలో జరగనున్న ఎన్నికల్లో ప్రస్తుత శాసనమండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డినే మరోమారు నిలపాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జంగయ్య అధ్యక్షతన వర్చువల్‌గా జరిగింది. నర్సిరెడ్డి గత ఐదున్నర సంవత్సరాలుగా శాసన మండలి సభ్యునిగా విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రశంసనీయమైన కృషి చేశారు. వివిధ యాజమాన్యాల ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలతో పాటు వివిధ వర్గాల ప్రజాసమస్యలను కౌన్సిల్ లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా మరొకమారు శాసన మండలి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు రాములు, దుర్గాభవాని, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

### – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణం రావి భద్రారెడ్డి గార్డెన్స్‌లో భువనగిరి పట్టణం, మండలానికి చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆడబిడ్డలకు వరం లాంటిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ప్రతి పేదవారిని ఆదుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశమనిఅన్నారు. రాబోయే రోజులలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్య కథనానికి స్పందన

### స్పందించిన ఎంపీడీవో

### చెట్లను తొలగిస్తున్న పంచాయతీ కార్యదర్శి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : సూర్య కథనానికి మండల పరిషత్ అధికారులు స్పందించారు. సోమ వారం "చెత్త శుద్ధి పై...ఏది చిత్త శుద్ధి "శీర్షికతో సూర్య దినపత్రికలో కథనాన్ని ప్రచురించింది. మం డల అభివృద్ధి అధికారిని జ్యోతిలక్ష్మి సూచన మేరకు మండల కేంద్రంలోని స్మశానాటిక, సెగ్రి గ్రేషన్ షెడ్లులలో ఉన్న కంపచెట్లను తొలగింపు ప్రక్రియ మొదలు పెట్టమని తెలిపారు. మిగిలిన గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కంపచెట్లను కూడా తొలగించడం జరుగుతుందని అన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సాయం చేసిన తోటి మిత్రులు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీకి చెందిన రావుల సతీష్ తండ్రి రావుల యలమయ్య ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. సతీష్ మిత్రులు జడ్పి స్కూల్ శాలిగౌరారం 2006-07 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 25000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్బంగా సతీష్ తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున దేవరకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్దిశెట్టి సుధాకర్ నియమింపబడిన సందర్బంగా మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. సుధీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిని నియమిచడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చుండూరు వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ సభ్యులు కోడిదాల వెంకటయ్య, వస్కుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కొడిదాల శ్రీను, వస్కుల సైదులు, వస్కుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటి కమలమ్మకు ప్రముఖుల నివాళి



రాజాపేట, మేజర్‌న్యూస్ : కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ దశదిన కర్మ బుధవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి మధుసూదన్ రెడ్డి, మీసమల్లేశం, కాకల్లా రామచంద్రం,చెట్కూరి ఆంజనేయులు,గుల్లన తిరుమలేష్, చేల్మెడి వెంకటేష్, సుంకే నర్సింలు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరా శ్రీరాములు, గుంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి రూపంలో అమ్మవారు



మోతే, మేజర్‌న్యూస్ : శ్రీశ్రీశ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవ లలో భాగంగా మండలంలోనీ ఉర్లుగొండ గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతకు బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఖమ్మంపాటి నరహరి, ఖమ్మంపాటీ వెంకన్న(జగన్), కట్టా నరసయ్య, మండవ వెంకటనరసయ్య, ఖమ్మంపాటీ రాంబాబు, ఖమ్మంపాటీ భాస్కర్, ఖమ్మంపాటీ అశోక్, మండవ అశోక్, మండవ గట్టేష్, మండవ మహేష్, మొక్క గణేష్, ఖమ్మంపాటీ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలం కాట్రేవు గ్రామంలో శ్రీ అన్నపూర్ణదేవి దేవాలయంలో దసరా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారు గులాబీ రంగు వస్త్రంలో శ్రీ మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. మహిళలచే విశేషంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అష్టైశ్వర్యాలు కలుగుతాయనే నమ్మకంతో భక్తులు మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తోకల గోపాల్ రెడ్డి- సుగుణ, బచ్చు కిష్టయ్య-జయమ్మ, బద్దం రాజయ్య-చంద్రమ్మ, బచ్చు మల్లేశం-అరుణ,గోధుమ గడ్డ నరేందర్ రెడ్డి-స్వప్న, కడగంచి యాదయ్య-అండాలు, బచ్చు పాపయ్య, సుర్కంటి పద్మమ్మ ప్రధాన అర్చకులు ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం ఎల్లాపురం గ్రామంలో దుర్గ దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తీగల శేశిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వి.సుబ్బారావు విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుఖ సంతోషాలతో విలసిల్లాలని వారు కోరుకున్నారు, ఇట్టి కార్యక్రమంలో తీగల శేశిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకన్న, వినయ్, గోపి, సాత్విక్ రెడ్డి, సాయి, గ్రామ కమిటీ అధ్యక్షులు సతీష్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, అల్లావుద్దీన్ గ్రామ, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**నల్గొండ టౌన్ :** నల్లగొండ పట్టణంలోని 6వ వార్డు శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ వారు అమ్మవారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను కంచర్లకు అందచేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారం. నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, 6వ వార్డు ఇంచార్జ్ కుందూరు ప్రవీణ్ కుమార్, రంగారెడ్డి నగర్ మాజీ సర్పంచ్, యల్క శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, హరీష్, శ్రీనివాసరెడ్డి, లోకేష్ రెడ్డి, రవి గౌడ్, కట్ట సతి రెడ్డి, విక్రమ్ రెడ్డి, జిల్లా భాను, హనుమంత రెడ్డి, గాదే వివేక్ రెడ్డి, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు వెంట ఉన్నారు.



**మోతే :** మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపం వద్ద బుధవారం కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన చింతకుంట్ల నరేష్ రెడ్డి అశ్విని దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు 7వ రోజు చదువుల తల్లి సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెలిదండ శేఖర్ రెడ్డి, తాటికొండ మధు, గట్టికొప్పుల అశోక్ రెడ్డి, పందిరి నరేష్, మాలి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** విద్యాలక్ష్మి స్వరూపంలో దర్శనమిచ్చిన అమ్మవారి ముందు పుస్తకాలను



పలకలను పెట్టి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు మానేపల్లి రామారావు మురళి కృష్ణ గోపి కృష్ణ సూచనల మేరకు పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించి పుస్తకాలను ఉచితంగా పంపిణి చేసారు.



**నడిగూడేం :** మండల పరిధి లొని సిరిపురంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో తోట్ల బజార్‌లొ భుధవారం దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఏడవ రోజు సర్వస్వతి దేవి అలంకరణలొ భక్తులకు దర్శనం ఇచ్చారు. పురోహితులు చక్రధర చార్యలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ పసుపు లేటి నరేష్,నవ్య,డగ్రా సురేష్,సునీత పీటలపై కూర్చున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు.





**నూతనకల్ :** అన్ని దానాలలో కెల్లా అన్న దానం మిన్న అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల రవి యాదవ్, అనంతుల నాగ లింగం, లింగాల గోపి, పసుల మల్లయ్య, పిల్లలమర్రి మల్లయ్య, పసుల అవిలయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పసుల వేణు, అనంతుల విక్రమ్, విజయ్, పిల్లలమర్రి సాయి తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘం ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ దుర్గా అమ్మవారు మహాలక్ష్మిదేవి అవతారం శ్రీ మహాకాళి శ్రీ మహాలక్ష్మి శ్రీ మహా సరస్వతి దుర్గాంబికా అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు అర్చకులు నందిబట్ల లక్ష్మి నారాయణ శాస్త్రి శ్రీకర్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోకారం గ్రామానికి చెందిన బైరు లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శిష్టి సతీష్ ఉపాధ్యక్షులు మాటూరి శివకుమార్, గోగికార్ శ్యామలాల్, మైసోళ్ళ శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ తోట శేఖర్, సలహాదారులు మాటూరి కృష్ణ, గట్టు రాజు, బచ్చు శ్రీనివాస్, పాతకోట నరేష్, కోక్కల ఆనంద్, కార్యదర్శిలు నాగేల్లి పాండు, మైసోళ్ళ వేణు, మైసోళ్ళ ప్రవీణ్, కల్కూరి మధు, బుంగమట్ల మహేష్, భువనగిరి నవీన్ కుమార్, భువనగిరి ప్రవీణ్, భువనగిరి మహేందర్, శివకుమార్, అరవింద్, మాటూరి ప్రభాస్, నితిన్, యశ్వంత్.సన్నీ సూర్వీ శివ సాయి శిష్టి, కౌశిక్, పెద్దలు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నడిగూడేం :** నడిగూడేం మండల కేంద్రం లో శివ గణేష్ యూత్ ఆధ్వర్యం లో యాదవ బజార్ లొ ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహం వద్ద నేడు గురువారం అన్న దాన కార్యక్రమం నిర్వజిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.భక్తులు అన్నదానానికి అధిక సంఖ్య లొ హాజరు కావాలని కోరారు.

**చింతపల్లి :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. చింతపల్లి మండలం గోడకండ్ల గ్రామంలోని రచ్చబండ దగ్గర ఏర్పాటుచేసిన దుర్గామాతకు బుధవారం మాజీ సర్పంచ్ కొండూరు. శ్రీదేవి శ్రీనివాస్ దంపతులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం వారాహి మాత హోమంలో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులు నాగభట్ల పవన్ కుమార్ శర్మ, హోమ కార్యక్రమంలు నిర్వహించారు. దంపతులను ఆశీర్వదించారు. నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. హోమ కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. అదేవిధంగా రచ్చబండ దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాతకు విగ్రహం ఇప్పించిన మాజీ వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్ కే.యాదయ్య దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు.



మాల్ వెంకటేశ్వర నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత సరస్వతి దేవిగా అలంకరించారు. కూస్మాండ పూజ అనంతరం భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మన్, ఆలయ ధర్మకర్త కె.లక్ష్మమ్మ జంగయ్య, వేణుగోపాలస్వామి గుడి చైర్మన్. గోపాల్ , మాస భాస్కర్, సురేష్, వ్యాపారస్తులు, పురోహితులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు అమరవాది లక్ష్మీనారాయణ, వూరే లక్ష్మణ్ దంపతులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పూజా, హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజ అనంతరం హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఊరే లక్ష్మణ్ దంపతులు, మాస బాలరాజ్ దంపతులు, మాస. భాస్కర్ దంపతులు, కుటుంబ సభ్యులు, వ్యాపారస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు తెలిపారు. మాల్ వెంకటేశ్వర నగర్ లోని త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మాల్ మార్కెట్ లోని శ్రీ గాయత్రి పీఠం ఆధ్వర్యంలో దుర్గామాతకు నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరిస్తున్నట్లు శ్రీ గాయత్రీ పీఠం వ్యవస్థాపకులు కొవ్విడి సాయిబాబా శాస్త్రి అన్నారు. బుధవారం శుద్ధ షష్టి సరస్వతి దేవిగా దుర్గామాతను అలంకరించారు. పూజ అనంతరము చండీ హోమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో రచ్చబండ దగ్గర ఏర్పాటు



చేసిన దుర్గామాతకు స్టార్ టివి ఆంజనేయులు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. పది సంవత్సరాల లోపు9 మంది అమ్మాయిలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టార్ టీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా దుర్గామాత ఆశీస్సులతో 9 మంది అమ్మాయిలకు 10 సంవత్స రాల లోపు వారికి పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. దువ్వ వెంకటేష్ దంపతులు, దుర్గామాత కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బుధవారం దుర్గామాత మండపాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి లో,పెద్ద కందుకూరు,ధాతర్ పల్లి గ్రామాల్లో, రాజపేట మండలం దూదివేంకటపురం, రఘునాథపురం గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత మండపాల్లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గామాతల వద్ద నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని ఉన్నత పాఠశాలలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాలు ఏడవ రోజు బుధవారం ఎంగిలిపు బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవితో పాటు చింతకుంట్ల మంగమణి లక్ష్మీ నారాయణ రెడ్డి, ముత్తవరపు లక్ష్మీ పాండురంగారావుతో పాటు వందలాది మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.

**చివ్వేంల :** ఆడపిల్లను పుట్టనిద్దాం... పెరగనిద్దాం... ఎదగనిద్దాంఅనే నినాదంతో




బుధవారం సూర్యాపేట పట్టణంలోని ఒకటవ వార్డుకు దకుడలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి మాట్లాడుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అని వయసుతో సంబంధం లేకుండా లైంగిక దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్న మృగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లల విషయంలో జోక్యం చేసుకోవాలంటే భయపడే విధంగా శిక్షలు ఉండాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలని కోరారు. అప్పుడే దేశంలోనేరాలు, ఘోరాలు అదుపులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు పిండిగా నాగమణి, కోట సృజన, కొప్పుల రజిత, ఆవు దొడ్డి భాగ్యమ్మ,ఎల్గూరి లక్ష్మి,ఎల్లమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

### దాతర్‌పల్లి గ్రామ సమస్యల పరిష్కారం కోసం

## విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : దాతారుపల్లి గ్రామ చెరువు నింపుట, దాతారు పెల్లి నుండి యాదగిరిగుట్టకు తార్ రోడ్డు వేయించుట, దాతార్ పెల్లి నుండి మల్లాపూర్ వరకు తార్ రోడ్డు వేయించుట, భువనగిరి నుండి ఉదయం సాయంత్రం దాతారు పల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించుట గురించి, దాతారు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మించుట, మా గ్రామ యువతి యువకులకు వృత్తి వ్యాపారం చేసుకొనుటకు లోన్లు ఇప్పించుట. పై విషయాలను పురస్కరించుకొని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో మనవి చేయునది ఏమనగా మా దాతరుపల్లి గ్రామ సమస్యలను తీర్చగలరని మనవి చేయుచున్నాము. ముఖ్యంగా మా గ్రామంలోని వ్యవసాయ బావులు ఎండిపోతున్నాయి. కావున మా చెరువును కాలువల ద్వారా నింపగలరని మనవి.అదేవిధంగా మా గ్రామంలోలి నుండి యాదగిరిగుట్టకుపోవు దారి చాలా అధ్వానంగా ఉన్నది కావున రోడ్డు వేయించగలరు మా గ్రామము నుండి 60 నుండి 80 మంది వరకు భువనగిరి కాలేజీ కి వెళ్ళే విద్యార్థులు ఉన్నారు వారికి బస్సు సౌకర్యం సరిగా లేదు. ఇట్టి మా సమస్యలు తీరుస్తారని మేము కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో దాతరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని ఆనంద్ గౌడ్, బత్తిని రాజు గౌడ్, మంగ సత్యనారాయణ, బత్తిని కృష్ణ గౌడ్,ముదిగొండ సుధాకర్, బత్తిని గణేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కష్టపడే... కొలువుదీరే...



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన జలగం సుష్మ, శ్రీరామ రామ్మూర్తిలు మంగళవారం విడుదల చేసిన డీఎస్సీ 2024 నియామకాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌లుగా ఎంపికయ్యారు. బుధవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా నియామక పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలుగా ఎంపికైన సుష్మ మాట్లాడుతూ నా ఈ ఉద్యోగానికి ఎంపిక కావడం వెనక నా భర్త చిర్ర శ్రీనాథ్ సహాయ సహకారాలు ఉండడం వల్లే ఈ లక్ష్యాన్ని నేను చేరుకోగలిగానని దీనికై పట్టుదలతో నన్ను చదివించడానికి కోచింగ్ సెంటర్‌కు తన ప్రోద్భలంతో పంపించడం వల్లే నేను ఈరోజు ఈ లక్ష్యాన్ని చేరుకోగలిగానని తెలిపారు. కాగా మరొక ఉపాధ్యాయుడిగా ఎంపికైన శ్రీరామ రామ్మూర్తి నిరుపేద కుటుంబానికి చెందిన వాడు అయినప్పటికీ అకుంఠిత దీక్షతో తన పోరాటపటిమను చూపించి ఉద్యోగాన్ని సాధించాడు. తల్లి, తండ్రి, తమ్ముడు వారితో పాటు తనకు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నప్పటికీ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉద్యోగానికై ఎనలేని శ్రమ చేసి ఉద్యోగాన్ని సాధించారు. వీరి ఇరువురికి ఉద్యోగం రావడం పట్ల గ్రామ ప్రజలు,బంధుమిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## స్వామి వారి దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన విమాన గోపురమునకు బంగారు తాపడం కొరకు దేవస్థాన నిధులు మరియు భక్తుల విరాళాల ద్వారా వచ్చిన నిధులను వాడుటకు జి.ఓ.ఆర్.టి.నం.100, తేది.27.09.2024 ద్వారా అనుమతించియున్నారు. దీనికి సంబంధించి రాగి రేకుల పని పూర్తి అయినది. వీటిని విమాన గోపురమునకు అమర్చి చూడడమైనది. ఈ బంగారు తాపడం పనిని మెసర్స్ స్మార్ట్ క్రియోషన్స్, చెన్నై వారికి ఇవ్వడమైనది. వీరు గతములో ఇదే దేవాలయమునకు సంబంధించిన ధ్వజస్థంబం, గర్భాలయం ముఖద్వార పనులు చేసియున్నారు. ఈ బంగారు తాపడం పని మొత్తం 60కిలోల బంగారం అవసరం. విరాళముల ద్వారా బంగారం 31 10-500 20 కోట్ల రూపాయలు నగదు ద్వారా వచ్చినయున్నవి. ఇట్టి 20కోట్ల నగదు ద్వారా సుమారు 26కిలోల బంగారం కొనుగోలు చేయడం జరుగుచున్నది. దేవస్థానమునకు సంబంధించిన 13కిలోల గోల్బాండ్స్ వాడుట జరుగుచున్నది. దేవస్థానం వద్ద గల 2కిలోల బంగారం మరియు 776కిలోల వెండికి సమానంగా వచ్చు బంగారమును కూడా ఈ తాపడం పనికి వాడటం జరుగుతుంది. ఈ రోజు మంచి ముహూర్తం ఉన్నందు వలన రాగి రేకులను చెన్నైకి ట్రాన్స్పోర్టు చేయడం జరుగుచున్నది. వచ్చే మార్చి -1 నుండి శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములు ఉన్నందున ఈ మొత్తం బంగారు తాపండం పనిని ఫిబ్రవరి-2025 వరకల్లా పూర్తి చేయుటకు తెలంగాణ ప్రభుత్వం సంకల్పించినది. ఈ పని మొత్తం 10,000 చదరపు అడుగులు ఉంటుంది. మెసర్స్ స్మార్ట్ క్రియోషన్స్కు చదరపు అడుగుకు రూ.3900/-ల చొప్పున మొత్తం పనికి రూ.3,90,00,000/-లు అవుతుంది. దీనిని యాదగిరిగుట్ట దేవస్థానం నుండి ఖర్చు చేయుట జరుగుచున్నది.

# స్వామివారి దేవస్థానంలో ఆయుధ పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : బుధవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్తానములో టిజి ఎస్‌పిఎఫ్ సిబ్బంది అయుధ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహణ నిర్వహణ అధికారి శ్రీ ఏ.భాస్కర్ రావు, శ్రీ నరసింహ మూర్తి - టెంపుల్ ఛైర్మన్, ఎన్.త్రినాథ్ కమాండెంట్- ఎస్‌పిఎఫ్, డి.భాస్కర్ -డిఈఓ, ఇన్స్‌పెక్టర్ కె.శేషగిరి రావు ఎస్‌పిఎఫ్, ఇతర సిబ్బంది ఆయుధ పూజా లో పాల్గొన్నారు.

## హెూమం నిర్వహిస్తున్న పూజారులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాల ద్వారా వచ్చిన ఆదాయం 14,34,164.

## నరసింహ గౌడ్ మృతి బాధాకరం

### 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : కుర్మేడ్ గ్రామానికి చెందిన గునిగంటి నర్సింహా గౌడ్ సోమవారం చనిపోయినాడు. అతని మరణాని చింతిస్తూ ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా కుర్మేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం 5000 రూపాయలు గునిగంటి శ్రీను, మధు కు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు, మాల్ మార్కెట్ డైరక్టర్ గౌని జంగయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి. కృష్ణయ్య, గీతకార్మిక అధ్యక్షులు గౌని రవి గౌడ,సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య, గ్రామస్తులు, యాచారం యాదయ్య, అనంతుల మల్లేష్, అలవాల జంగయ్య, చిక్కొండ జంగయ్య, ఏకరి వెంకటయ్య, అలవాల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారికే మండల అధ్యక్ష పదవిని కేటాయించాలి

## పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : గత కొన్ని నెలలుగా గుర్రంపోడు మండలంలో ఖాళీగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని పార్టీని బలోపేతం చేసే అర్హత కలిగిన వారికి మాత్రమే కేటాయించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారం లో ఉన్నా లేకపోయినా పార్టీ కోసం కష్టపడి పనిచేసి గ్రామస్థాయిలో కార్యకర్తలను ఆదుకొని పార్టీని ముందుకు తీసుకువెళ్లి బలోపేతం చేసే వారికి మండల అధ్యక్ష పదవిని కేటాయిస్తే బాగుంటుందని అన్నారు. ఇటీవల కేవలం కొంతమంది బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఒక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన రాహిత్యం తో అధ్యక్ష పదవి నిర్ణయించామని చెప్పడం సబబు కాదని ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌లు గుర్రం పోడు మండల పార్టీ అధ్యక్ష పదవి విషయంలో బాగా ఆలోచించి ఇటీవల పార్టీ అధ్యక్ష పదవి గురించి జరిగిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా గుర్రం పోడు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అన్ని విధాలా శాయశక్తులా కృషి చేసే వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, తేలుకుంట్ల కుర్మాల్ రెడ్డి, వడిత్య నాగరాజు నాయక్, జాల మల్లేశం, వేముల యాదయ్య, కూనూరు సైదిరెడ్డి,మునుకుంట్ల రాజేష్ రెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ మరణకాండను వెంటనే ఆపాలి

## ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పాలస్తీనా గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణ కాండను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శిలు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నెల్లికంటి సత్యం తెలిపారు. సోమవారం ఈ దాడులను నిరసిస్తూ నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఈ దాడులను ఆపాలని ఇజ్రాయిల్ పై ఒత్తిడి తేవాలని కోరారు. సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణపూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని, ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది పాలస్తీయన్లు మరణించారని చెప్పారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిధలయ్యారని, వీరే కాకుండా భవనాలు, పాఠశాలల క్రింద మరో 10వేల మంది సమాధి అయ్యారని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్ లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టిందని, ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకు సంఘీభావం ప్రకటించాలని ప్రజలు, ప్రజా తంత్ర వాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, ఎల్.శ్రావణ్ కుమార్ పబ్బు వీరస్వామి, బండ శ్రీశైలం, జి.రామచంద్రం, చినపాక లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, మహమ్మద్ సలీం, బి నరసింహ, గంజి మురళీధర్, ఎన్ రామలింగయ్య, పి నర్సిరెడ్డి, మురళి, తుమ్మల పద్మ, చాపల శీను, దండెంపల్లి సత్తయ్య, రమేష్, మల్లం మహేష్, అక్బర్, కుంభం కృష్ణ రెడ్డి, లెనిన్, నలుపరాజు సైదులు, సుజాత, మన్నం బిక్షం, బొల్లు రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బిసి రాజ్యాధికారమే లక్ష్యం

## శక్తి మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్‌బి అతిధి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన బిసి రాజ్యాధికారం-ఒక సమాలోచన సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాలకు చెందిన వక్తలు"బి సి రాజ్యాధికారమే లక్ష్యం"అనే ఏక వాక్య తీర్మాణాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రైతు సమన్వయ పూర్వ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ "బిసిలు ఆర్థికంగా ఎదగాలన్నారు.చదువునే ఆయుధంగా మార్చుకొని పరిపాలకులుగా మారాలన్నారు. ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న వారికి చదవడం లో సహాయం చేయాలన్నారు. పండుగలు,వేడుకలను ఆర్భాటంగా చెయ్యడం మాని అట్టి మొత్తాలను పొదుపుగా మార్చుకోవాలని సూచించారు. జూనియర్ కళాశాల యాజమాన్య సంఘము రాష్ట్ర నాయకులు సింగనబోయిన మల్లేశం మాట్లాడుతూ బి సి రాజ్యాధికారం సాధించాలంటే బిసి కులాల్లో వున్న ఇగో పోవాలన్నారు,కేవలం ఓటు బ్యాంకులు గా కాక పరిపాలకులుగా మారాలని సూచించారు.జిల్లా విజిలెన్సు మరియు మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురుపంగ శివలింగం మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్‌లో బహుజన రాజ్యాధికారాన్ని సాధించిన మాన్యశ్రీ కాన్షిరాం గారి వర్ధంతి రోజున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం హర్షనియ్యమన్నారు. బి సి రాజ్యాధికారానికి ఎస్‌సి, ఎస్‌టిల సహకారం చాలా అవసరమని తెలియజేశారు. లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు రాజు నాయక్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన చూసుకున్నా బి సి లకు రాజ్యాధికారం తప్పనిసరి అని తెలిపినారు.బి సి విద్యార్థి విభాగం నాయకులు పల్లగొర్ల రాందేవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఈ దేశంలో నిరాదరణకు గురిఅయినది బిసి వర్గాలన్నారు. జనాభా అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం ఆవేశంతో కాకుండా ఆలోచనతో ముందుకెళ్లాలని సూచించారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రయివేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘము కోశాధికారి దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ రోజు ప్రారంభమైన ఈ సమరోత్సాహం ఇలాగే కొనసాగాలన్నారు. విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘము నాయకులు దేవరకొండ నర్సింహాచారి మాట్లాడుతూ బి సి అన్ని కులాల నాయకత్వాలను ఒక తాటిమీదికి వచ్చిన రోజు రాజ్యాధికారం సొంతం అవుతదని అన్నారు. శ్రీ నవభారత్ డిగ్రీ, పి జి కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ బిసి రాజ్యాధికారం ఎంతో దూరం లేదని, గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాజేష్, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామ మంచి సహాయకుల శిక్షణ తరగతులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : గత నాలుగు రోజుల నుండి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు బుధవారం ముగిసినట్లు ఆర్డబ్ల్యూఎస్ డీఈ అజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు మంచినీటిని అందించే బాధ్యత గ్రామ సహాయకుల పైనే ఉందని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు సునీత, సత్యనారాయణలు ఏఈలు ఉదయ్ కుమార్, హకీంలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి బాలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అందు బాటులో ఉండి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, పంచాయితీ కార్యదర్శి శర్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గిరిజన విద్యార్థిని



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలంలోని కర్షల గడ్డతండా, ధర్మారం గ్రామానికి చెందిన గుగులోతు దసిలి బయోలాజికల్ సైన్స్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించింది. మొదటి నుండి చదువులో చురుకుగా ఉండి ఎంతో పట్టుదలతో కృషిచేసి ఈ ఉద్యోగానికి అర్హత సాధించడం ఎంతో హర్షనీయమని గ్రామస్థులు, మండల వాసులు తెలిపారు. దస్లీ ప్రభుత్వ పాఠశాలలో చదివి తదుపరి భువనగిరి ప్రతిభా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, నవభారత్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ, ఎస్ఎల్ఎన్ఎస్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్టాన్ఫోర్డ్ కాలేజీలో బిఈడి చేసి, మామూలు గిరిజన తండా నుంచి వచ్చిన ఒక పేద అమ్మాయి స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపిక కావడం ఎంతో గర్వనీయమని దసలీ వాళ్ళ అమ్మానాన్నలు భీముడు, అంబి సంతోషం వ్యక్తం చేశారు.

# పిఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా సామినేని శ్రీనివాసరావు



నడిగూడేం, మేజర్‌న్యూస్ : పిఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా సామినేని శ్రీనివాస రావు ఏక గ్రీవంగా ఎన్నిక య్యారు. ఈనెల7,8తేదీ ల్లో రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ లో జరిగిన పిఆర్‌టీయూ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పూలగం దామోదర్ రెడ్డిలు ఈ నియామకం చేసారు.శ్రీనివాసరావు సుమారు మూడు దశాబ్దాలుగా సంఘం లో పలు పదవులు చేపట్టారు.ప్రస్తుతం ఆయన నడిగూడేం మండలం తెల్లబల్లి హైస్కూల్ లో మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు.కాగా శ్రీనివాసరావు మాట్లాడుతు తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు ధన్యవాలు తెలిపారు.డివిజన్ లో సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.కాగాశ్రీనివాసరావు నియమాకం పట్ల జిల్లా అధ్యక్షులు టి జితే ందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, మండల అధ్యక్షులు కాసాని నాగేశ్వరావు,ప్రధాన కారయదర్శి వీసాల కోటయ్య,గెజిటెడ్ హెచ్ఎమ్‌లు శ్రీనివాస్,పద్మావతి, కొల్లు నాగేశ్వరావు,సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు పోలూరి శ్రీనివాస్ రెడ్డి,మండలసోసియేట్ అధ్యక్షులు సాధు బ్రహ్మనందం,కార్యదర్శి నర్సి రెడ్డి,మహిళా పాధ్యక్షురాలు మేకల కవిత,మహిళాకార్యదర్శి చంద్ర కళ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## కోదాడలో ఆగిన నారా భువనేశ్వరి



కోదాడ, మేజర్‌న్యూస్ : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి, వారి మనవడు దేవాన్ను బుధ వారం విజయవాడ నుండి హైద రాబాద్ వెళ్తూ బైపాస్ రోడ్డులోని శ్రీరంగాపురం వద్ద ఉన్న చైనా పట్నం ఫిల్టర్ కాఫీ షాపు వద్ద కాఫీ తాగి వెళ్లారు. వారికి ఆ షాపు యజమాని హరి దంప తులు స్వాగతం పలికారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాల యంలో నేడు నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లను బుధవారం తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎస్సై ప్రవీణ్ కుమా రులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సద్దుల బతుకమ్మ వేడుకలను శ్రీకనకదుర్గమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బతుకమ్మ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం వద్ద బతుకమ్మల నిమజ్జనం కోసం లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వెంకటరెడ్డి, నాగిరెడ్డి అంతయ్య, వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన వార్డుకు - మన చైర్మన్

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక 23వ వార్డు యందు చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో సంబంధిత గౌరవ వార్డు సభ్యులు, అధికారులు, సిబ్బందితో వార్డు పర్యటన చేసి ప్రతి ఇంటిని సందర్శించి నేరుగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక పరమైన సమస్యలు లేకుంటే అట్టి వాటిని తక్షణమే పరిష్కరి స్తామని, ఆర్థిక పరమైన సమస్యలు ఏవైనా ఉన్నయెడల, అట్టి వాటిని తగు అనుమ తుల తీసుకున్న పిదప్ప పనులు ప్రారంభించుటకు కృషి చేస్తామని, ప్రజలకు చిన్న చిన్న సమస్యలే సకాలంలో పరిష్కారం కాకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఆ విధంగా ఏమైనా సమస్యలు ఉన్నయెడల మా దృష్టికి తీసుకురా వాలని, మా దృష్టికి రాకపోవడం వల్ల కూడా చిన్న చిన్న సమస్యలు పెద్ద సమస్యలు గా తయారవుతున్నాయని అందుకోసమే ఇట్టి వార్డు పర్యటన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి, వార్డు సభ్యులు పడిగెల రేణుక ప్రదీప్, అధికారులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో 12వ బెటాలియన్‌కు మంచి పేరు

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*





రాష్ట్రంలోనే 12 బెటాలియన్‌కు మంచి పేరు ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం అన్నేపర్తి వద్ద ఉన్న 12వ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించిన ఇంటర్ కాయి గేమ్స్ స్పోర్ట్స్ మీట్స్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు ప్రజలను కాపాడే వారని, అలాంటి పోలీసు ఉద్యోగులకు, పోలీస్ శాఖకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. 12వ బెటాలియన్‌లో సిసి రహదారుల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు.అలాగే 12వ బెటాలియన్ లోని పోలీసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డిఎ, సరెండర్ వంటివి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. 12వ బెటాలియన్ కు సమీపంలో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన 3 ఎకరాల స్థలంలో 25 కోట్ల రూపాయలతో పర్యటకశాఖ ద్వారా హరిత హోటల్ ను నిర్మించనున్నామని, 12 వ బెటాలియన్ ఉద్యోగులు చిన్న చిన్న ఫంక్షన్లు, వివాహాల వంటివి అందులో చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాక ఇటువైపున మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉందని ,2004లో ఏర్పాటు చేసిన యూనివర్సిటీకి నెల రోజుల్లో కొత్త వైస్ ఛాన్స్ లర్ తో పాటు, ఎగ్జిక్యూటివ్ కమిటీ రానున్నదని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కి బడ్జెట్ ను, మౌలిక సదుపాయాలను కల్పించి పటిష్టం చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు నింపి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టును పూర్తి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా గడచిన 3 రోజులుగా బెటాలియన్ లో నిర్వహించిన కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ అథ్లెటిక్ పోటీలలో గెలుపొందిన వారికి మంత్రి జ్ఞాపికలను అందజేశారు. 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య,12 వ బెటాలియన్ పోలీస్ అధికారులు, డిఎస్పి శివరామిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు ఈ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ కు హాజరయ్యారు.

## డీఎస్సీ ఫలితాల్లో ఐదుగురు ఉత్తీర్ణత

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సెకండ్ గ్రేడ్ టీచర్ డీఎస్సీ ఫలితాల్లో మండలానికి చెందిన ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రానికి చెందిన షేక్ కరీం, చాటా హేమలత, శివన్నగూడ గ్రామానికి చెందిన గేంటేల అశోక్, యరగండ్లపల్లి గ్రామానికి చెందిన అవంచల దర్శన్, బచ్చనగొని పుష్పలత డీఎస్సీ ఫలితాలలో ఉద్యోగాలు సాధించారు. బుధవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఆర్డర్ కాపీలు తీసుకున్నారు. ఉద్యోగాలు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులు కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఒక బస్తాకు ఒక కిలో మాత్రమే కట్ చేయాలి

### - ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సివిల్ సప్లై అధికారులతో సమావేశం అయి వడ్ల కోనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వడ్లను కొనుగోలు చేయాలని తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వడ్ల కొనుగోల్లు సక్రమంగా జరగాలని తెలిపారు.ఒక బస్తాకు ఒక కిలో వడ్లను మాత్రమే కట్ చేయాలని తెలిపారు. ఏ-గ్రేడ్‌ను ఏ-గ్రేడ్ లాగానే కొనాలి. లారీలు ఆగకుండా చూడాలని మిల్లుల్లో అన్ లోడ్ త్వరగా జరగాలని తెలియజేసారు. మొత్తం 142 కొనుగొలు కేంద్రాలు ఉన్నాయని ప్రత్యేకించి 12 సన్న వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంబింసున్నామని తెలిపారు. సెంటర్ ఇంచార్జ్‌లు రైతులకు ఇబ్బంది కలగ కుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోం, సివిల్ సప్లై అధికారులు, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మెనేజర్, జిల్లా మార్కెంటింగ్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్, డీఆర్డిఏ పిడి,ఆర్టీఏ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజన్నకు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాబోయే మంత్రి వర్గ విస్తరణ లో మంత్రి పదవి రావాలని ఎమ్మెల్యే వీరాభిమాని జిట్టగోని సైదులు (పండ్లబండి సైదులు) మండల కేంద్రంలోని శివరామ క్షేత్రా లయంలో నెలకొల్పిన కనకదుర్గా దేవికి బుదవారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. దుర్గ మాత బుదవారం 7వ రోజు సరస్వతి దేవిగా దర్శనం ఇవ్వ డంతో విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొండోజు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడికి పితృవియోగం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన ఉడుతల పేద్దులు బుధవారం పరమపదించారు. కాంగ్రెస్ శ్రేణులు పార్థవదేహానికి పూలమాల అర్పించి ఉడతల యాదయ్యను పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ అనిల్ రెడ్డి, యరగండ్లపల్లి మాజీ సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్మల వెంకటేష్ గౌడ్, మర్రిగూడ ప్యాక్స్ డైరెక్టర్ బాయికాడి ఏడుకొండలు గౌడ్, చిలువేరు విష్ణు, కొండూరు మాజీ సర్పంచ్ కుంభం నరసమ్మ మాధవరెడ్డి, మేతరి యాదయ్య, బేత వెంకటేష్, ఆయా పార్టీల నాయకులు ప్రజలు హాజరయ్యారు.